17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 16 నవంబర్ 2023 పేజీలు 8

# నిఘా పెట్టండి

- మద్యం పాలసీని ఖచ్చితంగా అమలు చేయాలి
- మద్యం అక్రమ రవాణా నిల్వలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు

వివరాలు 2లో...



## ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం

# నా బాధ్యత

- ప్రతి ఒక్కరూ ఆర్థిక సాధికారత సాధించాలి
- మల్టీ పర్పస్ సామాజిక భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలశౌరి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పార్లమెంట్ పరిధిలో ప్రతి ఒక్కరూ ఆర్థిక సాధికారత సాధించాలని, ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే నా భాద్యత అని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలశౌరి అన్నారు. బుధవారం 8వ వార్డులో 65 లక్షల ఎన్.పి.టి.సి 2లో



జిల్లాలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని

# కలిసికట్టుగా విజయవంతం చేయాలి

కేంద్ర సెన్సెస్ ఆపరేషన్ డైరెక్టర్ ఎం రామచంద్రుడు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఈనెల 26వ తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 26వ తేదీ వరకు జిల్లాలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వంచే జిల్లా ప్రభారి (ఇంఛార్జి) అధికారిగా నియమించబడిన కేంద్ర సెన్సెస్ ఆపరేషన్ డైరెక్టర్ ఎం.రామచంద్రుడు జిల్లా అధికారులకు సూచించారు. బుధవారం మధ్యాహ్నం వారు జిల్లా కలెక్టర్ పి రాజాబాబుతో కలిసి నగరంలోని కలెక్టరేట్ విసీ హాల్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంపై జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లా పంచాయతీ అధికారి కార్యక్రమ నోడల్ అధికారి నాగేశ్వర్ నాయక్ వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం విశేషాలను మిగతా 2లో




## సహకారం అందించాలి

- దోష రహిత తుది ఓటర్ల జాబితా రూపొందిస్తున్నాం
- రాజకీయ పక్షాలను కోరిన కలెక్టర్ 2లో..

## ప్రకృతి సాగు.. ఆరోగ్యానికి సోపానం

- ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో ప్రకృతి సాగును చేపట్టండి
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు 7లో..

# ప్రమాణానికి సిద్ధం

- ఇసుక, గ్రావెల్ అక్రమ తవ్వకాలకు మాకు ఎటువంటి సంబంధం లేదు
- ఏం అక్రమాలు చేసామో నిరూపించగలరా
- దేవినేని ఉమాకు సవాల్ విసిరిన మొండితోక బ్రదర్స్

**నందిగామ, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** ఇసుక అక్రమ తవ్వకాలకు, గ్రావెల్ అక్రమ త్రవ్వకాలకు మాకు ఎటువంటి సంబంధం లేదని మళ్లీ, మళ్లీ చెబుతున్నాం,సత్యమ్మ తల్లి ఆలయంలోనే కాదు, మీరు ఏ భగవంతుడిని నమ్మితే అక్కడ వెంకటేశ్వర స్వామి ఆలయం అయినా, అల్లాః సాక్షిగా అయిన, ఏసుక్రీస్తు సాక్షిగా అయిన ఎక్కడైనా ప్రమాణానికి సిద్ధం అని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్



దేవినేని ఉమాకు సవాల్ విసిరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ మమ్మల్ని మీరు వసూలు బ్రదర్స్ అని అన్నారు.. మేము ఎక్కడ వసూలు మిగతా 7లో...

(మొదటిపేజీ తరువాయి)



# నిఘా పెట్టండి

- మద్యం పాలసీని ఖచ్చితంగా అమలు చేయాలి
- మద్యం అక్రమ రవాణా నిల్వలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు.

విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిబంధనలు మేరకు మద్యం పాలసీని ఖచ్చితంగా అమలు చేయడంతో పాటు మద్యం అక్రమ రవాణా నిల్వలు అమ్మకాలపై గట్టిగా నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ పాలసీ నిబంధనల అమలపై బుధవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల మేరకు మద్యం పాలసీని ఖచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 122 బార్‌లు 119 షాపుల ద్వారా మద్యం అమ్మకాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం అక్రమ రవాణా నిల్వలు చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. మద్యం అమ్మకాల సమయాలను తు.చ.తప్పకుండా పాటించేలా చూడాలని కలెక్టర్ ఎక్సైజ్ అధికారులకు సూచించారు. అనుమతులు లేని బ్రాండులను విక్రయించే బార్లు పై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాలలో వాహనాల తనిఖీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇతర రాష్ట్రాల నుండి నాన్ డ్యూటీ పేయిడ్ మద్యం రాష్ట్రంలో విక్రయించకుండా గట్టి నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలో కాపు సారా తయారీ పై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి కాపు సారా తయారీని పూర్తిగా అరికట్టాలని అధికారులను ఆదేశించారు. కాపు సారా తయారు చేస్తున్న వ్యక్తులను గుర్తించి వారికి ప్రత్యామ్నయ ఉపాధి అవకాశాలను కల్పించి జిల్లాను కాపు సారా తయారి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని సూచించారు. బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం అమ్మకాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారి టి. శౌరి, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ రామకృష్ణప్రసాద్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యు. సుబ్బారావు, గొల్లపూడి ఎక్సైజ్ డిపో మేనేజర్ కాశీ విశ్వేశ్వరరావు, ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు పి. శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, నిక్‌సన్, జె. రామేష్, సబ్ ఇన్‌స్పెక్టర్లు కె.ఎస్ చంద్రశేఖర్, వై ఈశ్వరరావులు ఉన్నారు.

# సహకారం అందించాలి

**దోష రహిత తుది ఓటర్ల జాబితా రూపొందిస్తున్నాం**

**రాజకీయ పక్షాలకు కోరిన కలెక్టర్**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** దోష రహిత తుది ఓటర్ల జాబితా రూపొందిస్తున్నామని ఇందుకు రాజకీయ పక్షాలు తమ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు కోరారు. గుర్తింపు పొందిన రాజకీయ పక్షాల ప్రతినిధులతో ప్రతి వారం నిర్వహించే సమావేశంలో భాగంగా బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 లో భాగంగా అక్టోబర్ 27వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. దీనిపై డిసెంబర్ 9వ తేదీ వరకు అభ్యంతరాలు సవరణలకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 2,3 శని ఆదివారాలలో స్పెషల్ క్యాంపైన్ డేస్ గా నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్ల నమోదు జాబితాలో సవరణలను తీసుకోవడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 26వ తేదీ నాటికీ క్లైమ్స్ అండ్ అబ్ జెక్షన్‌లను పరిష్కరించి 2024 జనవరి 5వ తేదీన దోష రహిత తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నామన్నారు. ఏప్రిల్ 15, 2023 నుండి నేటివరకు ఫామ్ 6లో నమోదైన 85,245 దరఖాస్తులు, ఫామ్ 7లో నమోదైన 76,308 దరఖాస్తులు, ఫామ్ 8లో నమోదైన 1,67,365 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తున్నామన్నారు. నవంబర్ 4,5 శని, ఆదివారాలలో నిర్వహించిన స్పెషల్ క్యాంపైన్ డేస్ లో 6,131 ఫామ్ 6,7,8 దరఖాస్తులు రావడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఈవియంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసి రాష్ట్రం లోనే మొదటి జిల్లాగా గుర్తింపు పొందామని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎస్.వి. నాగేశ్వరావు, ఎలక్షన్ సెల్ డీటి రాజేశ్వరి, వైఎస్సార్ పార్టీ ప్రతినిధి వై. ఆంజనేయరెడ్డి, టిడిపి పార్టీ ప్రతినిధి ఎల్. శివరామప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పి. ఏసుదాసు, సిపిఐఎం పార్టీ ప్రతినిధి డివి కృష్ణ, బిజెపి పార్టీ ప్రతినిధి పివి. శ్రీహరి, అమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి కె. పరమేశ్వరరావు ఉన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం నా బాధ్యత




(మొదటిపేజీ తరువాయి)

నిధులతో నిర్మించనున్న మల్లీ పర్పస్ సామాజిక భవన నిర్మాణానికి బాలశౌరి ఎం.ఎల్.ఎ సింహాద్రితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎం.పి మాట్లాడుతూ ఎన్.టి.పి.సి వారి ఆర్థిక సహాయంతో మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో 5 సామాజిక భవనాలు మంజూరు అయితే వాటిలో 3 అవనిగడ్డ నియోజకవర్గంలో రామానగరం, అవనిగడ్డ, కోడూరు లో మొత్తం 3 భవనాలు నిర్మించనున్నట్లు చెప్పారు. రామానగరంలో ఇటీవలె శంఖుస్థాపన చేయగా అవనిగడ్డలో శంఖుస్థాపన చేశామని, త్వరలో కోడూరు భవనంకు శంఖుస్థాపన చేస్తామని చెప్పారు. ఎస్.సి., ఎస్.టి., బిసి అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శనీయం అని ఇచ్చిన హామీలలో 95 శాతం అమలు చేసిన సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. పార్లమెంట్ పరిధిలో ప్రతి ఒక్కరూ ఆర్థిక సాధికార సాధించేందుకు బ్యాంకుల నుండి ఋణాలు పొందాలని 30 శాతం సబ్సీడీపై ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ స్కీమ్ ద్వారా ఋణాలు అందిస్తున్నారని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మత్స్యకారులకు సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా 4 కోట్ల రూపాయలతో కృత్తివెన్ను, నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ, మచిలీపట్నం మండలాల్లో వలలు, బోట్లు, జెట్టీలు కట్టించడం వంటి జరుగుతున్నాయని పార్టీ ద్వారా వీరికి జీవన ఉపాధి కల్గించడం జరుగుతుందన్నారు. బ్యాంకు ఋణాలు పొందడం మన హక్కు అని సి.ఎం ఆలోచన విధానం దేశంలో మన రాష్ట్రానికే గర్వ కారణం అన్నారు. క్యాన్సర్ వ్యాధి ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉందని గుర్తించడం జరిగిందని, 2 కోట్ల రూపాయలతో ప్రత్యేక బస్సు ద్వారా ప్రతి గ్రామంలో తిరుగుతూ ముందస్తుగానే క్యాన్సర్ వ్యాధిని గుర్తించడంతో పాటు నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని త్వరలోనే బస్సు రానున్నట్లు ఎం.పి చెప్పారు.



ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ఎం.పి బాలశౌరి సహకారంతో దాలిపర్రు వద్ద ఎత్తిపోతల పథకం నియోజకవర్గంలో 1.95 కోట్లు ఎన్.టి.పి.సి నిధులతో సామాజిక భవనాలు, అవనిగడ్డలో కిడ్నీ డయాలసిస్ సెంటర్, 140 కోట్లు నాబార్డ్ నిధులతో ఎదురుమొండి వారధి మంజూరు చేయించారన్నారు. మిగిలిపోయిన పనులకు త్వరలోనే ప్రారంభిస్తామని సింహాద్రి చెప్పారు. ఎన్నో ఏళ్ళగా ఎదురుచూస్తున్న 22ఎ నిషేదిత భూముల సమస్యలను పరిష్కరించిన సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎస్.టి లు ఈ ప్రాంతంలో కమ్యూనిటీ భవనం నిర్మించాలని కోరారని, ఈనాటికి నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ దివంగర ఉపప్రధాన మంత్రి బాబూ జగ్గజీవన్‌రావు విగ్రహాలకు ఎం.పి., ఎం.ఎల్.ఎ లు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించిన అనంతరం సామాజిక భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ గౌరుముచ్చు ఉమా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీ, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, వై.యస్.ఆర్.సి.పి జిల్లా నాయకులు మాదివాడ రాము, భాషా, వైస్ ఎం.పి.పి పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, జిల్లా ఎస్.సి సెల్ నాయకులు నలుకుర్తి రమేష్, మాజీ సర్పంచ్ నలుకుర్తి ఫృధ్వీరాజ్, రాజనాల మాణిఖ్యాలరావు, గాజుల పోతురాజు, మునిమ్మలతో పాటు పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు 8,9 వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

**జిల్లాలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని**

# కలిసికట్టుగా విజయవంతం చేయాలి



(మొదటిపేజీ తరువాయి)

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. అనంతరం జిల్లా ప్రభారి ఎం రామచంద్రుడు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన కేంద్ర ప్రభుత్వం సమావేశం నిర్వహించి కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని నిర్ణయించిందన్నారు. ప్రతి రాష్ట్రానికి నోడల్ అధికారులను నియమించిందన్నారు. అలాగే రెండు జిల్లాలు లేదా మూడు జిల్లాలకు ఒక ప్రభారి అధికారిగా నియమించారన్నారు. ఆ ప్రకారం కృష్ణా, ప్రకాశం జిల్లాలకు తాను జిల్లా ప్రభారి అధికారిగా నియమించబడి జిల్లాకు వచ్చానన్నారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అమలు చేస్తున్న 17 సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులు సరిగా వినియోగించుకుంటున్నారా లేదా విచారించి ఇంకా ఎవరైనా అర్హులై ఉండి లబ్ధి పొందని వారు ఉంటే అటువంటి వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అందజేయడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అంతేకాకుండా ఆ సంక్షేమ పథకాల వివరాలను ప్రజలందరికీ విస్తృతంగా తెలియజేసి వారిలో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయవలసి ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారుల విజయ గాథలను వివరిస్తూ వాటిని పక్కాగా డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. మొదటి దశలో నవంబర్ 26 నుంచి వచ్చే సంవత్సరం జనవరి 26 తేదీ వరకు రెండు నెలలు జరగనున్న ఈ కార్యక్రమానికి జిల్లాకు నాలుగు వాహనాలను కేటాయించడం జరుగుతుందని, ఉదయం మధ్యాహ్నం మొత్తం కేటాయించిన గ్రామాల అంతా తిరిగి సంక్షేమ పథకాలు ఎలా వివరించాలో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని, అన్ని స్థాయిల్లోనూ కమిటీలు, శిక్షణా తరగతులు ఏర్పాటు ఎలా అమలు అవుతున్నాయో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అన్ని కార్యక్రమాలు ఈనెల 21వ తేదీ కల్లా పూర్తి కావాలని సూచించారు. ప్రతిరోజు జరిగే కార్యక్రమాలను ఏరోజుకారోజు ఆన్లైన్లో సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజబాబు మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా, మండల,పట్టణ స్థాయి కమిటీలతో పాటు గ్రామ స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమైన 34 ప్రభుత్వ శాఖలను భాగస్వాములను చేస్తున్నామని వారంతా సమాయత్తం కావాలన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో ఏదో ఒక సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉంటుందని కొన్నింటికి కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులు వస్తుంటాయని అన్నింటినీ కలిపి ప్రజలకు విస్తృతంగా తెలియపరిచేందుకు, ఇంకా పథకాల లబ్ధి పొందని వారిని గుర్తించి వారు సద్వినియోగం చేసుకునేలా అధికారులందరూ చొరవ చూపాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సజావుగా అమలు అయ్యేందుకు వీలుగా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ కిందిస్థాయి వరకు ఎంతగానో తోడ్పడుతోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారం సంబంధిత లబ్ధిదారులకు సులభంగా చేరవేసి వారిలో అవగాహన పెంపొందించడంతో పాటు ఆ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు అన్ని విధాలా సులభతరం అవుతుందన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమర్థవంతంగా అమలు చేసేందుకు కార్యోన్ముఖులు కావాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెద్ది రోజా, జెడ్పి సీఈవో వి. జ్యోతిబసు, డిఆర్డిఏ డ్వామా పిడీలు పిఎస్ఆర్ ప్రసాదు, సూర్యనారాయణ, డిఈఓ తహేరా సుల్తానా, డీఎస్ఓ పార్వతి, సిపిఓ బద్రి నారాయణ, జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి వెంకటరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, ఎల్డీఎం జయవర్ధన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తికి విజయవంతంగా చికిత్స





**విజయవాడ, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్, ఇతర కార్డియాక్ సమస్యలు కలిగి ఉండటం తో పాటుగా ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్న 65 ఏళ్ల పురుషునికి వైద్య ఆ పరంగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించి విజయవాడలోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏఓఐ) మంగళగిరి, విజయవంతంగా చికిత్స చేసింది. ఈ రోగి యొక్క కేసు సాంప్రదాయిక శస్త్రచికిత్సా విధానాలకు ఆవల, ఏఓఐలో అందించబడిన అత్యాధునిక సాంకేతికత, నైపుణ్యం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పింది. రోగికి మొదట్లో అతని ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను పరిష్కరించడానికి శస్త్రచికిత్స కోసం ప్లాన్ చేయబడింది. అయినప్పటికీ, ఇటీవలి మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్, తీవ్రమైన కార్డియాక్ కోమోర్బిడిటీల కారణంగా, శస్త్రచికిత్స అసాధ్యంగా పరిగణించబడింది. ఈ క్లిష్టమైన సమయంలో, ఏఓఐ ఒక మార్గదర్శక ప్రత్యామ్నాయం-స్టీరియోటాక్టిక్ బాడీ రేడియేషన్ థెరపీ (ఎస్బీఆర్టీ) చేయాలని నిర్ణయించింది. ఎస్బీఆర్టీ అనేది ఒక అధునాతన నాన్-ఇన్వాసివ్ ట్రీట్‌మెంట్, ఇది అధిక-మోతాదు రేడియేషన్‌ను కణితికి ఖచ్చితంగా అందిస్తుంది, చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యకరమైన కణజాలానికి ఎలాంటి నష్టం చేయదు. చికిత్స ఐదు ఫ్రాక్షన్ లో చేశారు, ఇది రోగి యొక్క గుండె ఆరోగ్యంపై ప్రభావాన్ని గణనీయంగా తగ్గించింది. డాక్టర్ ఎస్.మణి కుమార్, రేడియేషన్ ఆంకాలజీ, అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏఓఐ) మంగళగిరి మాట్లాడుతూ, రోగిని సమగ్రంగా పరీక్షించిన తరువాత, రోగి యొక్క గుండె పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఎస్బీఆర్టీ ఎంచుకోవాలనే నిర్ణయం తీసుకోబడింది. ఈ చికిత్సా విధానం రోగి యొక్క గుండె, చుట్టుపక్కల అవయవాలకు ప్రమాదాన్ని తగ్గించేటప్పుడు, కణితికి ఖచ్చితమైన రేడియేషన్ మోతాదులను అందించడానికి అనుమతిస్తుంది. మేము విజయవంతమై న ఫలితం పట్ల సంతోషిస్తున్నాము, రోగి అద్భుతమైన రీతిలో కోలుకోవడం ఏఓఐలో అందించబడిన సంరక్షణ, నైపుణ్యం యొక్క నాణ్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఏఓఐ, విజయవాడ యొక్క ప్రాంతీయ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీ సర్ (ఆర్‌సీఓఓ) మహేందర్ రెడ్డి, ఏఓఐ వద్ద సాంకేతిక పురోగతిని వెల్లడిస్తూ, “ఏఓఐ వద్ద, మా రోగులకు సాధ్యమైనం త ఉత్తమమైన ఫలితాలను అందించడా నికి అత్యాధునిక సాంకేతికత, వినూత్న చికిత్స ఎంపికలను ఉపయోగించుకోవడానికి మేము అంకితభావంతో కృషి చేస్తున్నాము. ఎస్బీఆర్టీతో ఈ రోగికి విజయవంతమైన చికిత్సనందించటం క్యాన్సర్ సంరక్షణను అభివృద్ధి చేయడంలో, రోగులకు అందుబాటులో ఉన్న అత్యంత ప్రభావవంతమైన, అనుకూలమైన చికిత్సలను పొందేలా చేయడంలో మా అచంచలమైన అంకితభావానికి ఒక ప్రధాన ఉదాహరణగా నిలుస్తుంది” అని అన్నారు. ఎస్బీఆర్టీ చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన రోగి, ఇప్పుడు గత ఆరు నెలలుగా రెగ్యులర్ ఫాలో-అప్‌లో ఉన్నారు, సానుకూల రికవరీ పథాన్ని అనుభవిస్తున్నారు. సవాలుతో కూడిన వైద్య పరిస్థితులలో రోగులకు ఆశ, వైద్యం అందించడానికి అధునాతన వైద్య సాంకేతికతలను ఉపయోగించడంలో ఏఓఐ పోషించిన కీలక పాత్రను అతని కేసు నొక్కి చెబుతుంది. అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏఓఐ), విజయవాడలోని క్యాన్సర్‌కు అత్యుత్తమ ఆసుపత్రిగా మంగళగిరిలోని ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో పూర్తి స్థాయి సౌకర్యాన్ని నిర్వహిస్తోంది. అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ భారతదేశం, దక్షిణాసియాలో సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఆసుపత్రుల నెట్‌వర్క్‌ను విస్తరించింది. మంగళగి రిలో క్యాన్సర్‌కు సంబంధించి అగ్రశ్రేణి ఆసుపత్రిగా పరిగణించబడుతున్న ఏఓఐయుఎస్‌లోని ప్రముఖ ఆంకాలజీ కేంద్రాలలో అనుసరించిన విధంగా ప్రామాణిక క్యాన్సర్ చికిత్స ప్రోటోకాల్‌లు, మార్గాలను అందిస్తుంది. వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడిన ఈ క్యాన్సర్ ఆసుపత్రికి విజయవాడ, గుంటూరు నుండి సౌకర్యవంతంగా చేరుకోవచ్చు.

# పిల్లల దృష్టి లోపాలు సవరించి వెలుగులు నింపే ప్రక్రియ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** బాలల నేత్ర సంరక్షణా వారోత్సవాలు (నవంబర్ 13 నుంచి 19 వరకు ) నిర్వహణలో భాగంగా స్థానిక కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం, తాడిగడప, విజయవాడ వద్ద నున్న ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్యశాల వారు నేత్ర వక్రీభావన లోపాలు పైన అవగాహన కలిగించు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగానే 19 నవంబర్ 2023 ఆదివారం ఉదయం 7.00 గంటలకు తాడిగడప, కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం వద్ద నుండి బాలల నేత్ర సంరక్షణా వాక్ నిర్వహిస్తున్నాది. కనుగుడ్డు సైజులలో సహజ వ్యత్యాసాలు కారణంగా వక్రీభావన లోపాలు సంభవిస్తాయి. వీటిని మేము చిత్రాల ప్రక్రియ ద్వారా ప్రభావితం చేస్తాము. దీని అవగాహనకు మనం మన కంటిని కెమరా గాను, రెటీనాను ఫిల్మ్ గాను ఊహించుకుని చూస్తే కాంతి కిరణాలు కంటి వెనుక భాగంలో ప్రసరణకు కంటి ఆకారం అనుమతించకపోతే వక్రీభవన లోపాలు సంభవిస్తాయి. మయోఫియా (దగ్గర దృష్టి), హైపర్ మెట్రోఫియా (దూరదృష్టి), అష్టిగ్మాటిజం (ఒకవైపుకే దృష్టి సారించటం) వంటివి కంటి వక్రీభవన లోపాలలోని రకాలు. ఇలా ఉన్న పిల్లలు తమ రోజు వారీ పనుల నిర్వహణకు తరచూ ఇబ్బంది పడుతుంటారు. అంటే చదివేటప్పుడు తలనొప్పి రావటం, కళ్ళకు అలసటగా ఉండటం సంభవిస్తుంటుంది. ఇవి మెల్లకన్ను వృద్ధికి దారితీయవచ్చును. ప్రపంచ వ్యాప్తంగా అంధత్వానికి ప్రధాన కారణం సవరించని వక్రీభవన లోపాలే కీలకం అని గణాంకాలు చెపుతున్నాయి. అలాగే 2050 నాటికి 48% పిల్లలు మయోపియాతో బాధపడతారని ఇది ప్రజారోగ్య సమస్యగా పరిగణించ వచ్చును. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ కృష్ణప్రియ, ఎల్వీపీఈఐ, కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం, విజయవాడ కన్సల్టెంట్ నేత్ర వైద్య నిపుణులు వక్రీభవన పెరుగుదలకు దోహదపడే లోపాలు జన్యుసంబంధిత, తల్లితండ్రులలో ఒకరికి లేదా ఇద్దరికీ హ్రస్వ దృష్టి వంటివి ఉంటే అవి పిల్లలలో వక్రీభవన లోపాలు పెరుగుదలకు కీలకమవుతాయి అన్నారు. అలాగే పర్యావరణ కారకాలు అంటే ఎక్కువ సమయం స్క్రీన్ చూడటం, దృష్టి సారించి దగ్గరగా పనిచేయటం, బహిరంగ ప్రదేశాలలో తగినంతగా పనిచేయక/ఆడుకో వటం చేయకపోవటం కుడా మయోఫియాను పెంచుతుంది. అన్నారు. నేత్ర సంరక్షణ కొరకు 1, 3, 5 సంవత్సరాల వయసులో పిల్లలకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించాల్సిన ఆవశ్యకతను ఆమె నొక్కి వక్కాణించారు. పుస్తకాలు దగ్గరగా పెట్టుకు చదుతున్న లేదా టెలివిజన్ ను దగ్గరగా చూస్తున్న, స్కూల్ లో బ్లాక్ బోర్డు స్పష్టంగా కనిపించక పోయిన, తరచూ తలనొప్పి రావటం, కళ్ళకు అలసట, కళ్ళను నలుపుకుని చూడటం వంటివి పిల్లలు చేస్తుంటే వెంటనే చికిత్స చేయించాలి. పిల్లలు టి.వీ చూసే సమయం నియంత్రించుట, ప్రతిరోజూ కనీసం ఆరుబయట ఒక గంటసేపు గడిపేటట్లు చూడటం, చదివేటప్పుడు 15 అంగుళాల దూరం, 60 డిగ్రీల యాంగిల్ ఉండేలా చూస్తే వక్రీభవన లోపాల నివారణకు ఉపకరిస్తాయి అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనసూయ కపూర్, ఎల్వీపీఈఐ, కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ హెడ్ మాట్లాడుతూ గుర్తించని, చికిత్స చేయని వక్రీభవన లోపాలు పిల్ల అభివృద్ధి పైన తీవ్ర ప్రభావం చూపుతాయి అన్నారు.



## గ్రంథాలయ వారోత్సవాలలో పాటల పోటీలు

**నందిగామ నవంబర్ 15 మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా గ్రంధాల సంస్థ శాఖ స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా స్కూలు విద్యార్థిని విద్యార్థులకు పాటల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య స్కూల్ టీచర్స్, విద్యార్థులు, మహిళా పోలీస్ సుజాత గ్రంధాల అధికారి షేక్ మస్తాన్వలిలు పాల్గొన్నారు.

## కులగణన సర్వే నిర్వహణకు మాస్టర్ ట్రైనర్స్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈనెల 27 నుండి ప్రారంభం కానున్న కుల గణన సర్వే నిర్వహణకు జిల్లాస్థాయిలో శిక్షణ ఇచ్చుటకు మాస్టర్ ట్రైనర్స్ ను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ/వార్డు సచివాలయ విభాగం నోడల్ అధికారి (డిఎల్‌డివో) కే. సుబ్బారావు, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి కె. బద్రి నారాయణ, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షేక్ షాహిద్ బాబు, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఎం. ఫణి ధూర్జటి, డి ఎల్ డి ఓ లు ఏ. ఎన్. వి. నాంచారరావు (ఉయ్యూరు), జి. పద్మ (మచిలీపట్నం), ఎంపీడీవోలు సునీత శర్మ (పెనమలూరు), కే. శ్రీనివాసరావు (మోపిదేవి), ఏవి రమణ (గుడివాడ), తాసిల్దార్లు అబ్దుల్ రెహమాన్ మస్తాన్ (గుడ్లవల్లేరు), కే. గోపాలకృష్ణ (చల్లపల్లి), వివి. భరత్ రెడ్డి (పామర్రు), కె. నవీన్ కుమార్ (మోపిదేవి) మాస్టర్ ట్రైనర్స్ గా వ్యవహరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

## అద్వాన స్థితి ప్రధాన రహదారి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రధాన రహదారి నుండి అశ్వరరావుపాలెం వెళ్ళే రహదారి పారిశుద్ధ్య లోపం కారణంగా ఆ ప్రాంత ప్రజలు, రహదారి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అవనిగడ్డ ప్రధాన రహదారి నుండి హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్, స్టేట్ బ్యాంక్, ఎస్.వి.ఎల్ కళాశాల, చైతన్య పాఠశాల, టెలికామ్ సెంటర్, ఎల్.ఐ.సి కార్యాలయాలతో పాటు పలు వాణిజ్య వ్యాపార సంస్థలు ఉండటంతో ఈ రహదారి రద్దీగా ఉంటుంది. ఇటువంటి రహదారి అద్వానంగా ఉండటంతో పాటు ఏ చిన్న పాటి వర్షం పడినా రహదారి కనుమరుగై గుంటలలో వర్షపునీరు దర్శనం ఇస్తూంటుంది. పారిశుద్ధ్య లోపం కారణంగా రహదారి వెంబడి చెత్త చెదారం వేస్తూ ఉండటంతో వాటిని తొలగించే పరిస్థితి లేకపోవడంతో దోమలు వీరవిహారం చేస్తూ ఉండటంతో ప్రాంత ప్రజలకు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దానికి తోడు వీధి కుక్కలు కూడా అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని చెత్త చెదారం చిందరవందర చేస్తున్న దృశ్యాలు కోకొళ్ళాలు. రహదారి పున:నిర్మాణం చేయడం ద్వారా పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# మేధావులకు గ్రంథాలయాలే పునాదిరాళ్లు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జాతీయ గ్రంథాలయాల 56వ వార్షికోత్సవం పరిష్కరించుకొని కృష్ణాజిల్లా గ్రంథాలయంలో మంగళవారం మచిలీపట్నం సాహితి మిత్రుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు వహించిన సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మేధావులకు పునాదిరాళ్లు గ్రంథాలయాలని అన్నారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు గ్రంథాలయాలే దేవాలయాలని అన్నారు. గత 56 సంవత్సరాలుగా కొన్ని కోట్ల మందికి గ్రంథాలయాలు ద్వారా సేవలు అందించడం జరిగిందని అన్నారు. ఒక మంచి పుస్తకం 100 మంది మంచి మిత్రులతో సమానం అని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టీ పెద్దిరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు మన వ్యవస్థకు సంపదని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలి అన్నారు. మచిలీపట్నం అసోసియేషన్ బార్ అధ్యక్షులు తుంగల హరిబాబు మాట్లాడుతూ న్యాయవాదులకు గ్రంథాలయాలు గుండెకాయ వంటివన్నీ అన్నారు. ఇందులో మహనీయుల గురించి నేటి సమాజంలో స్థితిగతుల గురించి తెలుసుకోవాలంటే విద్యార్థులు కచ్చితంగా గ్రంథాలయాలకు రావడం చేసుకోవాలని అన్నారు. హిందూ కళాశాల పూర్వ చరిత్ర ప్రధానోపాధ్యాయులు సవరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో నిరుద్యోగులను ఉద్యోగులుగా మారడానికి గ్రంథాలయాలు ఉపయోగపడిన విషయం తెలుసుకోవాలన్నారు. విజ్ఞాన భాండాగారాలుగా గ్రంథాలయాలు భాసిలు తున్నాయని అన్నారు. కళలు, సంస్కృతి సాహిత్యాలు గురించి తెలుసుకోవాలంటే గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సందర్శించాలని, కృష్ణా జిల్లా గ్రంధాలయానికి ప్రత్యేకత ఉందని, ఎన్నో విలువైన గ్రంథాలు ఇక్కడ లభ్యమవుతున్నట్లు భావ తరంగిణి ఎడిటర్ భవిష్య అన్నారు. సమాజానికి ప్రజలకు మధ్య గ్రంథాలయాలు వారధి వలె పనిచేస్తున్నాయని తెలుగు భాష సాంస్కృతి సమైక్య కార్యదర్శి అప్పినీడి పోతురాజు అన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని తెలుసుకోవాలంటే గ్రంథాల్లోయాల్లోని గ్రంథాలు చదవవలసిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం కు చెందిన ఆముదాలపల్లి శివ పూర్ణ ని విజేత అనే బిరుదుతో సాహితి మిత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా గ్రంథాలయాల సంస్థ కార్యదర్శి ఎన్ డి వి నగేష్, బార్ అసోసియేషన్ కార్యదర్శి కొట్టే రఘురాం, సీనియర్ న్యాయవాదులు గరిమల ప్రభాకర్‌రావు, కమ్మిలి విజయకుమార్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అడపా మురళి, వన్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**రెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** మండలం రుద్రవరం గ్రామంలో బాధిత కుటుంబాలకు బుధవారం స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఆర్థిక సాయాన్ని గన్నే ప్రసాద్(అన్నా) అందజేశారు. రుద్రవరం గ్రామానికి చెందిన అన్నం ఆంజనేయులు, మోదుగు వరపు రమేష్, కే. సుధారాణీ, మారాజు చంద్రశేఖర్, ఈడ చెన్నయ్య, కసుకుర్తి అప్పారావు, ఊదుకూరి రమేష్, మోదుగు వరపు మహిళకుమారిలకు రూ.20వేలు చొప్పున రూ.1.60లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని అన్నారు. ఈ దుర్మార్గ పరిపాలన అంతమొందించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.అనంతరం కూనపరాజుపర్వ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తోటకూర నారాయణరావును ఆయన నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. మాజీ తెలుగు యువత అధ్యక్షులు పాలంకి సురేష్‌రెడ్డి, రుద్రవరం టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, మాజీ సర్పంచ్ జరబల జమలయ్య, టీడీపీ నాయకులు జక్కుల సుందరం, వేములపల్లి రాజారావు, ఆలవాల సుబ్బారెడ్డితదతరులు పాల్గొన్నారు.

## రానున్నది చంద్రబాబు స్వర్ణయుగమే

**కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ**



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఇంకో 6 నెలలు ఈ కష్టాలు భరించాలని ఆ తర్వాత రానున్నది చంద్రబాబు స్వర్ణయుగమేనని కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ అన్నారు. మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో జరిగిన “భవిష్యత్ గ్యారంటీ” కార్యక్రమంలో పాల్గొన్న గోపు సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలను నాశనం చేసారని, విద్యుత్ చార్జీలను భారీగా పెంచారని, కనీసం మౌలిక సదుపాయలు కూడా కల్పించలేదన్నారు. “భవిష్యత్తుకు గ్యారంటీ–ఇది బాబు గ్యారంటీ”లో భాగంగా చంద్రబాబు ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించారు. మహాశక్తి పథకం కింద ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతి ఆడవారికి 19 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాల వారికి నెలకి 1500/- రూపాయలుఇవ్వటం జరుతుందన్నారు. “అన్నదాత” పథకం ద్వారా ప్రతి రైతుకి సంవత్సరానికి 20,000/-రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు. యువగళం పథకం ద్వారా యువతకు సంవత్సరానికి 36000/- ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇలా ప్రతి ఒక్కరికి మేలు జరిగే పథకాలు చంద్రబాబు పెట్టారని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 3, 4 బూతుల కన్వీనర్లు బోట్ల సాయి, శేరు భార్గవ్, మోకా రాజు,పెదసింగు వెంకటరమణ, కొక్కిలిగడ్డ గోవిందరాజులు,మోకా వెంకట రత్నం, మోకా రాము, మోకా శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జగనే ఎందుకు కావాలి కార్యక్రమ నిర్వహణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రతి ఇంటికి సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కి ప్రజలంతా మరోసారి బాసటగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవల్సిన అవసరం ఉందని మచిలీపట్నం నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ప్రజలను కోరారు. స్థానిక 50వ డివిజన్‌లో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ వెంకటేశ్వరమ్మ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), పలువురు కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనకు జిల్లా స్థాయి మండల స్థాయి కమిటీలు ఏర్పాటు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో కుల గణనకు జిల్లా స్థాయి, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఈనెల 27 నుండి ప్రారంభం కానున్న కుల గణన కార్యక్రమం సంబంధిత శాఖల సమన్వయంతో సజావుగా జరిగేందుకు జిల్లా మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. కుల గణన సర్వే నిర్వహణకు జిల్లాస్థాయి కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్, జిల్లా జాయింట్ కలెక్టర్ వైస్ చైర్మన్ కాగా, జిల్లా బీసీ సంక్షేమ సాధికారత అధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారులు ఇరువురు మెంబర్- కన్వీనర్లుగా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ) నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి, జిల్లా మైనారిటీ సంక్షేమ సాధికారత అధికారి కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మండల స్థాయి కమిటీలలో మండల తాసిల్దార్ కమిటీ చైర్మన్ గా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కన్వీనర్ గా, మున్సిపల్ కమిషనర్, సహాయ గణన అధికారి (ఏఎస్ఓ), ఈవో (పిఆర్ అండ్ ఆర్‌డి), మండల ఇంజనీర్ (పిఆర్), మండల విద్యాశాఖ అధికారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సభ్యులుగా ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. కులగణన జిల్లాలో విజయవంతం గా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ విధులు కేటాయించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కుల గణన కార్యక్రమం అంతటికి నోడల్ అధికారిగా, డి.ఆర్.ఓ, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి, జిల్లా బీసీ సంక్షేమ సాధికారత అధికారీ సమన్వయ అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ప్రతిరోజు కులగణన సర్వే డేటా సేకరణ, పర్యవేక్షణ,డేటా క్రోడీకరణ, ప్రతిరోజు జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించుట, ఈనెల 20వ తేదీ విజయవాడలో కుల గణనపై జరిగే ప్రాంతీయ స్థాయి సమావేశమునకు హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అందరు ఆర్డీవోలు, సంక్షేమ శాఖల అధికారులు డిఎల్ డివో లు, మున్సిపల్ కమిషనర్లు, జెడ్పి సీఈవో, సిపిఓ లు మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుటలో భాగస్వామ్యం కావాలి. ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో కులగణన పై అభిప్రాయ, సలహాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశంలో జిల్లాలోని పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లాలోని జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు తదితర ప్రజా ప్రతినిదులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ తదితర సంఘాల నాయకులు, మేధావులు, న్యాయవాదులు, ప్రజలు విరివిగా పాల్గొని తమ అభిప్రాయాలు సలహాలు సూచనలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. మండల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఏఎస్ఓ లు గ్రామ/వార్డు సచివాలయాల నుండి కులగణన సర్వే ఎన్యుమరేటర్ లను, సూపర్వైజర్లను గుర్తించాలని, ఈనెల 16 లేదా 17 తేదీల్లో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలలో పాల్గొనాలని, ఈ నెల 21, 22 తేదీల్లో మండల/మున్సిపాలిటీ స్థాయిల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు వార్డు పరిపాలన కార్యదర్శులు ఈనెల17 లేదా 18 తేదీల్లో మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలలో పాల్గొని, ఈ నెల 21, 22 తేదీల్లో గ్రామ స్థాయిలో ఎన్యుమరేటర్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## స్వాతంత్ర్య సమరంలో గిరిజన వీరుల

# త్యాగాలను స్మరించుకోవాలి





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** భారత దేశ స్వాతంత్ర సమరంలో ఎందరో గిరిజన వీరులు తమ ప్రాణాలు త్యాగం చేశారని వారి త్యాగాలను నేటి గిరిజన యువత తప్పక మననం చేసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశం మందిరంలో స్వాతంత్ర్య యోధుడు, జానపద నాయకుడు బిర్సా ముండా జయంతిని పురస్కరించుకోని నిర్వహిస్తున్న జనజాతీయ గౌరవ దినోత్సవం కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, జిల్లా రెవిన్యూ అధికారిణి పెద్ది రోజా,కార్పొరేటర్ ఏకశిరి వెంకటేశ్వరరావు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ముదిగొండ ఫణి ధూర్జటి పాల్గొన్న ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయన వేదిక పైనున్న వారితో కలిసి గిరిజన స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, గాము గంటు దొర, బోనంగి పండు పడాల్, కుడుముల పద్ద బయన్న, గాము మల్లు దొర, హనుమంతప్ప, కారం తమ్మన్న దొర, సంకోజి ముక్కుడు, గోకిరి ఎర్రేసు, మర్రి కుమ్మయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు సమర్పించారు. అనంతరం కలెక్టర్ పి. రాజబాబు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వీర గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల స్మారకార్థం నవంబర్ 15న జనజాతీయ గౌరవ్ దివస్‌గా నిర్వహించేందుకు కేంద్ర మంత్రివర్గం రెండు సంవత్సరాల క్రితం ఆమోదం తెలిపిందని, జన జాతీయ గౌరవ్ దివస్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల స్వాతంత్ర్య పోరాటాల త్యాగాలను రాబోయే తరాలకు తెలియ చెప్పే గొప్ప ప్రయత్నం ఈ రోజు అని ఆయన అన్నారు. ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధులలో జార్ఖండ్ ప్రాంతానికి చెందిన బిర్సా ముండా, 19వ శతాబ్దం చివరలో బ్రిటిష్ వలస ప్రభుత్వ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన నిజమైన యోధుడు అని అన్నారు. ప్రజాకర్షక గిరిజన నాయకుడు అయిన బిర్సా ముండా జయంతిగా నవంబర్ 15 వ తేదీన జరుపుకుంటారని తెలిపారు.బిర్సా ముండా గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజానాయకుడు, గిరిజనుల హక్కుల కోసం పోరాడి గిరిజనుల విశ్వాసం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు పాటుపడిన ప్రాంతీయ వీరుడని కొనియాడారు. ఆదివాసీ ప్రజలు ఆయనను ఎంతగానో ఆరాధించి ఆయనకు ఎంతో అభిమానం గా ‘భగవాన్’ అనే బిరుదు ఇచ్చారని అన్నారు. జనజాతీయ గౌరవ్ దివస్ కార్యకలాపాలు, లక్ష్యాలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా భవిష్యత్ దృష్టితో గిరిజన ప్రజల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అందరూ తప్పక ప్రోత్సహించాలని కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. అనంతరం జన జాతీయ గౌరవ దినోత్సవం కార్యక్రమంలో జిల్లాలోని గిరిజన ప్రముఖులకు గిరిజన సంక్షేమం కోసం పాటుపడుతున్న అధికారులకు, సంఘ నాయకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సువర్ణ, ఎస్-ఎస్ఏ ఏపీసి రాములు నాయక్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ గోవింద్, పెనమలూరు తాహిసిల్దార్ కె. వెంకట శివయ్య, ఘంటసాల తహసిల్దార్ బి. రామా నాయక్, మచిలీపట్నం నగరపాలక సంస్థ కార్పొరేటర్ ఏకశిరి వెంకటేశ్వరరావు, ఎరుకల సంఘ నాయకులు కుంభ అయ్యప్ప, మద్దెల పాండురంగారావు, వి. శ్రీను, ఏ. ప్రవీణ్, ఎన్ విజయబాబు, జి. నాగరాజు తదితరులు వున్నారు.



# ఇన్చార్జి నియామకంపై జన సైనికులు తీవ్ర అసంతృప్తి

## జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జనసైనికులు



**పెడన, మేజర్ న్యూస్ :** ఇటీవల జనసేన పార్టీ అధిష్టానం నియోజకవర్గ ఇన్చార్జిల నియామకం చేపట్టింది దీనిలో భాగంగా పెడన నియోజవర్గ ఇన్చార్జి నియామకంపై జన సైనికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం యడ్లపల్లి రామ సుధీర్ అహర్నిశలు పని చేయడమే కాకుండా కార్యకర్తలకు అండగా నిలబడ్డాడని అంతేగాక అధికార వైసిపి పార్టీ ప్రోత్బలంతో పోలీసు కేసుల సైతం లెక్కచేయకుండా నేటి వరకు నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో జనసేన పార్టీ తరపున కార్యకర్తలకు అండగా నిలిచి అధికార పార్టీ వైసిపి నాయకులు పెట్టిన అనేక ఇబ్బందులను సైతం లెక్కచేయకుండా నేటి వరకు కోర్టులు చుట్టూ తిరుగుతూ కష్టపడిన నాయకులను వదిలేసి కొత్తవారిని ఇన్చార్జిగా నియమించడంపై జనసైనికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ వ్యవహార శైలి పార్టీకి తీవ్ర నష్టం కలిగేలా ఉందని కొంతమంది జనసైనికులు వాపోతున్నారు. దీనిపై సమావేశాలు ఏర్పాటు చేసి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలని ఆలోచనలో ఉన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో మంత్రి జోగి తాకిడికి తట్టుకుంటూ అధికార పార్టీ వైఫల్యాలను ఎండ కడుతూ నిరాహార దీక్షలు, ధర్నాలు, ఇలా అనేక రకాల కార్యక్రమాలు జనసేన పార్టీ తరఫున చేసి,జనసైనికులకు అండగా నిలబడిన ఏకైక వ్యక్తి రామ సుధీర్ అని అటువంటి వ్యక్తిని వదిలేసి ఇన్చార్జి వేరే వ్యక్తికి ఇవ్వడం పట్ల కొంతమంది జనసైనికులు తీవ్ర ఆగ్రహం చెందుతున్నారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని వదిలేసి వేరే వారిని నియమించడం పట్ల పార్టీ క్యాడర్ పూర్తిగా పాడైపోతుందని పేర్కొంటున్నారు. టిడిపి తో జనసేన పొత్తు అనంతరం రాష్ట్రంలో కొన్ని అసెంబ్లీ సీట్లను పంచుకోవడం పట్ల ఇప్పటికే కొంతమంది నాయకులలో అసంతృప్తి ఏర్పడింది. ఇది ఇలా ఉండగా జనసేన జిల్లా కార్యవర్గం నిర్ణయాలపై జన సైనికులకు మింగుడు పడటం లేదు. టిడిపి జనసేన కలిసి రాబోయే ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధపడగా పెడన నియోజవర్గం సీటు టిడిపికి వస్తుందని మాటలు ఆ నోట ఈ నోట వినబడుతున్నాయి. ఒకవేళ టీడీపీకి పెడన నియోజవర్గ అసెంబ్లీ టిక్కెట్టు ఇచ్చిన కలిసి పని చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని జనసైనికులు పేర్కొంటున్నారు. అధికార వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా జనసేనకులు పనిచేస్తారని కూడా వాపోతున్నారు. ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించి నియోజకవర్గ జనసేన ఇన్చార్జిని సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని జన సైనికులు కోరుతున్నారు.

# 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవం



**గన్నవరం, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ గ్రంథాలయము ముస్తాబాద్‌లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా రెండవ రోజు బుధవారం ఉదయం 10 గంటలకు పుస్తక ప్రదర్శన కార్యక్రమమును నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు అన్నవరపు ఎల్జిబెత్ రాణి జడ్పిటిసి సభ్యులు బుక్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించినారు. తదుపరి అన్నవరపు ఎల్జిబెత్ రాణి కి మెమొంటోను ను బహుకరించి శాలువాతో సన్మానించడ మైనది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు షేక్ ఇమామ్, పార్వతి, ఉర్దూ స్కూలు హెచ్ఎం ఖాసిం, జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు డి. గణపతి రావు వేదికను అలంకరించినారు. అన్నవరపు ఎల్జిబెత్ రాణి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ, ప్రతి విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవలసినదని దానివలన వారికి భవిష్యత్తు మంచిగా ఉంటుందని, మంచి విజ్ఞానాన్ని సంపాదించడం వల్ల గొప్ప గొప్ప ఉద్యోగాలను సంపాదించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు, ఎంపీపీ స్కూలు ఉర్దూ పాఠశాల, ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాల, నవభారత్ హై స్కూల్, జాహ్నవి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పెద్దలు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. వేదికను అలంకరించిన పెద్దలకు స్వీట్, హాట్ లను పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్స్ ను స్నాక్స్ గా ఇవ్వడం జరిగినది. మ: 12 గంటలకు 3,4,5 తరగతులకు, 6,7 తరగతులకు, 8,9 తరగతులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నందిగామను అడ్డంగా దోచుకుంటున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



**నందిగామ, నవంబర్ 15, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్ మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ వ్యాఖ్యలను ఖండిస్తూ పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ళుగా నందిగామ దోచేశారు.కాదేది కవితకు అనర్హం అన్న చందంగా కాదేది వీరి దోపిడీకి అనర్హం కొండలు, గుట్టలు,చెట్లు, చేమలు,వాగులు, వంకలు, వైన్, ఇసుక, గంజాయి ఆఖరికి బియ్యాన్ని, రైతుబజార్ కూరగాయలను సైతం వదల కుండా నందిగామను అందినకాడికి దోచేశారు. మీ అవినీతికి సాక్షాలు కావాలా మీరు దోచేసిన ప్రకృతి సంపదే సాక్ష్యంగా మిగిలి ఉంది. గట్లు,గుట్టలు, కొండలు చూస్తుం డగానే లోయలుగా మారాయి, ఎక్కడబడితే అక్కడ ఇసుకను త్రవ్వేసి గ్రామ గ్రామానికి ఇసుక కొండలు వెలిశాయి, మహా వృక్షాలు కలిగిన నందిగామను నిలువ నీడ కూడా లేకుండా చేసింది మీరు కాదా? ఇంతకన్నా సాక్షాలు ఏమి కావాలి. సాక్షానికి ఒకరిని తీసుకురండి అంటున్నారు నందిగామ నియోజ కవర్గం ప్రజానీకమంతా కోడైకొస్తుంది.ప్రమాణాలకు కొత్త తెరలేపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అంటే నాలుగున్నర సంవత్సరాలు అడ్డగోలుగా అవినీతి చేసి అంబారుపేట సత్తెమ్మ అమ్మవారి దగ్గర ఒక్క ప్రమాణంతో చెరిపివేసుకోవాలనే మీ అత్యుత్సాహమే మీరు ఎంత అవినీతి పరులో తెలియజేస్తుంది.ప్రజలు మీకు ఓట్లు వేసింది వ్యక్తిగత జీవితం గురించి చర్చించుకోవడానికి కాదని గ్రహించాలి. ప్రజలు ఓట్లు వేసి మిమ్మల్ని గెలిపించింది ప్రజా సమస్యలు పరిష్కరించడానికి, ప్రతిపక్షం వారు లేవనెత్తిన విమర్శలను స్వీకరించి తగిన జాగ్రత్తలు తీసుకొని ముందుకు వెళ్ళటానికి మాత్రమే అన్నారు.గతంలో రైతుల పొలాలకు నీరు అందించడం లేదు మహా ప్రభో అని మోటర్లు బాగు చేయండి అని చెబితే ఒక రైతు చేత ఫేక్ వీడియో చేయించి మీరు ఏ విధంగా అభాసుపాలు అయ్యారో అందరూ చూశారు.దళితుల మీద దాడులు జరుగుతున్నాయి నిందితులను శిక్షించండి అని వేడుకుంటే మళ్లీ వాళ్లతో ఫేక్ వీడియో చేయించి ఏ విధంగా అభాసుపాలు అయ్యారు అందరూ చూశారు.ప్రజా ప్రతినిధులు ఈ విధంగా ఎత్తుగడలుతో కాదు సమస్యలు పరిష్కరించాల్సింది. ప్రజల నుండి వచ్చిన సమస్యలను స్వీకరించి వాటిని తగిన రీతిలో పరిష్కరించే ఆలోచన చేయండి.ఇతరుల వ్యక్తిగత జీవితాలపై మీ మెదడుకు పదును పెట్టే బదులు మిగిలి ఉన్న ఈ కొద్ది కాలంలో కొన్ని ప్రజా సమస్యలు అయినా పరిష్కరించండి. ప్రజలు మీకు తగిన రీతిలో గుణపాఠం చెప్పే రోజులు చెరువలోనే ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరంకి వీరస్వామి, ఏచూరి రాము, కంసాని సత్యవతి, శాఖమూరి స్వర్ణలత, శ్రీనివాస చారి, కాసర్ల లక్ష్మీనారాయణ, కాజా, వడ్డెల్లి సాంబశివరావు, శ్రీరామ్, పంగా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ధీమంత్ సాయి జన్మదిన వేడుకలు

### పలు చోట్ల కేకులు కట్ చేసిన వైసీపీ నాయకులు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ కుమారులు ధీమంత్ సాయి జన్మదిన వేడుకలను మంగళవారం మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో, ఇబ్రహీంపట్నంలోని వైసీపీ కార్యాలయంలో పలు చోట్ల వైసీపీ నాయకులు కేకులు కట్ చేసి ధీమంత్ సాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ ప్రజలకు మంచి చేస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బాటలో పయనిస్తూ, ధీమంత్ సాయి కూడా, తండ్రికి తగ్గ తనయునిగా మంచిపేరు తెచ్చుకోవాలని, పేదప్రజలకు అండగా నిలవాలని నాయకులు ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులతో ధీమంత్ సాయి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

## 5 వ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నంలో వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా లంకె అంక మోహన్ రావు, మిక్కిలి శరభయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి గల తేడాని వివరిస్తూ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు మిక్కిలి శరభయ్య, సచివాలయ కోఆర్డినేటర్ లంకె అంక మోహన్ రావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చిన్నయ్య, కొండపల్లి మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లమోతు దయాకర్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పచ్చిగోళ్ళ పండు, ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు శివశంకర, కొండపల్లి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు వసంతరావు, ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రాజేష్, వైఎస్ఆర్సిపి నాయకులు నాయకులు ఆనంద్, వైఎస్ఆర్సిపి నాయకులు వీరాంజనేయులు, మేడారాదా మాజీ వార్డ్ మెంబర్ జీవమణి, లవ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



**నందివాడ మేజర్ న్యూస్:** బాల్యవివాహాలను అరికడదాం అనే అంశంపై గుడివాడ 13వ వార్డు సచివాలయ ప్రాంగణంలో టూ టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డీఎస్పీ పి శ్రీకాంత్,సంబంధిత శాఖల ఉద్యోగులు, ప్రతినిధులు, బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడివాడ డీఎస్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను ఆయన వివరించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు చైతన్యవంతులై బాల్య వివాహలను నిర్మూలించాలని ఆయన పిలుపునిచ్చారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు భవిష్యత్తులో తలెత్తే సమస్యలపై ఐసిడిఎస్ అధికారులు విద్యార్థులకు తెలియజేశారు.ఈ అవగాహన కార్యక్రమానికి టూ టౌన్ సి.ఐ తులసీదర్,గుడివాడ అర్,ఐ నాగబాబు,అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు,తదితర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, స్థానిక పెద్దలు మామిళ్ళ ఎలీషా, సురేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.



## సూపర్ స్టార్ కృష్ణ ప్రధమ వర్ధంతి



**నందివాడ మేజర్ న్యూస్:** సూపర్ స్టార్ కృష్ణ ప్రధమ వర్ధంతి పురస్కరించుకుని బుధవారం గుడివాడలో సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కృష్ణ,మహేష్ బాబు అభిమాన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని గుడివాడ నియోజకవర్గ టిడిపి నాయకులు వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కౌబాయ్ గా, జేమ్స్ బాండ్ గా ప్రజలను అలరించిన నటుడు సూపర్ స్టార్ కృష్ణని కొని ఆడారు. సూపర్ స్టార్ కృష్ణ జీవితం కష్టపడే ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమన్నారు. ఎటువంటి పాత్రకైన జీవం పోసి నటించే గొప్ప వ్యక్తి సూపర్ స్టార్ కృష్ణ అని అన్నారు. సూపర్ స్టార్ కృష్ణ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన నటన ద్వారా అమరుడుగా మనందరి మధ్య జీవించే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ గుడివాడ టౌన్ ప్రెసిడెంట్ ఉకోటి శివాజీ, చిరంజీవి అభిమాన సంఘాల నాయకులు కందుల రవి, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, సాయన రాజేష్, బాలకృష్ణ అభిమాన సంఘ నాయకులు సాయిరాం రాజా, నిమ్మగడ్డ సత్యసాయి,మహేష్ బాబు అభిమానులు ప్రసన్న కుమార్ యాదవ్, కటారి రాంబాబు, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి పోటీల్లో వాగ్దేవి విద్యార్థికి సెకండ్ ప్రైస్



**జగ్గయ్యపేట నవంబర్ 15 మేజర్ న్యూస్ :** పట్టణంలో గల వాగ్దేవి కళాశాలలో జూనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థి నటరాజ్ ఈ నెల 9 నుంచి వైజాగ్‌లో జరుగుతున్న స్టేట్ లెవెల్ అండర్ 17 విభాగం బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్రస్థాయి సెకండ్ ప్రైజ్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి సురేష్ కరస్పాండెంట్ బి.సరిత అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాగ్దేవి కాలేజీలో చదువుతోపాటు క్రీడల్లోనూ ఆటల్లోనూ శిక్షణ ఇప్పించి వారికి క్రీడల్లో ఆసక్తిని పెంపొందించే విధంగా తయారు చేయడం జరుగుతుందని వారు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆ విధంగా విద్యార్థులను కళాశాల యాజమాన్యం తీర్చిదిద్దుతుందని అన్నారు. అలాగే విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## అరుణాచలం గిరి ప్రదక్షిణకు ఆర్‌టీసీ బస్సు




**గన్నవరం, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** ఈ నెల 25 శనివారం సాయంత్రం 07.00 గంటలకు గన్నవరం లో అరుణాచలం గిరి ప్రదక్షిణ కు బస్సు బయలుదేరి 26 వ తారీకు ఉదయం శ్రీకాళహస్తి దర్శనం చేసుకొని, మధ్యాహ్నం కాణిపాకం వినాయకుని దర్శించుకుని సాయంత్రము శ్రీపురం మహాలక్ష్మి అమ్మ వారి దర్శనం చేసుకుని, అదే రోజు రాత్రి అరుణాచలం చేరుకొని గిరి ప్రదక్షిణ, దర్శనం చేసుకుని 27 వ తేదీ మధ్యాహ్నం బయలుదేరి సాయంత్రం కంచి దర్శనం చేసుకుని, అదే రోజు రాత్రి బయలుదేరి 28 వ తేదీ ఉదయం 10.00 గంటలకు గన్నవరం చేరుకుంటారు. సూపర్ లగ్జరీ బస్సు.2o2 సీటర్. పుష్ బ్యాక్. టికెట్ 3000/- కావున భక్తులు ఈ సదవకాశమును వినియోగించుకో వలసినదిగా గన్నవరం డిపో మేనేజర్ కోరుచున్నారు. మరిన్ని వివరలకు సప్రదించవలచిన ఫోన్ నెంబర్ లు.. 8790996090, 7382905633

# విద్యార్థులు జాయింట్ అకౌంట్ ఓపెన్ చెయ్యాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని వివిధ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు 2022-23 విద్యా సంవత్సరమునకు సంబంధించిన జగనన్న విద్యా దీవెన నిధులు పొందేందుకు విద్యార్థి తన తల్లితో బ్యాంకులో ఉమ్మడి ఖాతా (జాయింట్ అకౌంట్) ఓపెన్ చేసే విధంగా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈనెల 28వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన 4వ విడత నిధులను జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ఆయన వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశమై విద్యార్థులు తమ తల్లులతో ఉమ్మడి ఖాతా ఓపెన్ చేయవలసిన విధివిధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన లబ్దిని పొందేందుకు విద్యార్థులు బ్యాంకులో వారి తల్లితో ఉమ్మడి ఖాతాను ఓపెన్ చేసి ఆయా బ్యాంక్ అకౌంట్ వివరాలను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉందని అన్నారు. జిల్లాలో 18,186 మంది డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఉమ్మడి ఖాతాను తెరవాల్సి ఉందని, ఎస్సీ వర్గానికి చెందిన విద్యార్థులతో పాటు ఫైనల్ ఇయర్ చదువుతున్న ఇతర వర్గాల విద్యార్థులు తప్ప మిగిలిన ఎస్టి, బిసి, ఈబీసీ, కాపు, క్రిస్టియన్ మైనారిటీ, మైనారిటీ విద్యార్థులందరి చేత తక్షణమే ఉమ్మడి ఖాతాలను ఓపెన్ చేసే విధంగా బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు ఆయన సూచించారు. ఏదైనా బ్యాంకులో విద్యార్థితో పాటు తల్లికి బ్యాంక్ అకౌంట్ ఉన్నట్లయితే, ఆ విద్యార్థి అకౌంట్ కు తల్లి వివరములు లేదా తల్లి బ్యాంక్ అకౌంట్ కు విద్యార్థి వివరాలు జోడించడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అట్టి ఉమ్మడి ఖాతాకు ఎలాంటి డెబిట్ కార్డు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సౌకర్యం ఉండదని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ఉన్న ఉమ్మడి ఖాతాను ఓపెన్ చేయవలసిన విద్యార్థుల వివరాల ఆధారంగా తల్లిదండ్రులకు తెలియజేసి, దరఖాస్తులను బ్యాంకులలో సమర్పించిన అనంతరం విద్యార్థులు పొందిన జాయింట్ అకౌంట్ వివరాలను గ్రామ వార్డు సచివాలయాలలో సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపల్స్ అందరూ తమ కళాశాలలో 2022-23 విద్యా సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులందరికీ ఈ సమాచారం తెలియపరచాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసేందుకు కావలసిన పత్రాలను సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు వివరించారు. విద్యార్థి ఆధార్ తో పాటు వారి తల్లి ఆధార్ కార్డు, ఇరువురి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, విద్యార్థి గుర్తింపు కార్డు వంటివి తమతో పాటు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు షేక్ సాహిద్ బాబు, లీడ్ బ్యాంక్ మేనేజర్ జయవర్ధన్, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# సుపరిపాలన కొనసాగాలంటే సీఎం జగన్‌ను గెలిపించాలి

**నందిగామ, నవంబర్ 15, మేజర్ న్యూస్:** పట్టణంలోని 5,6 వార్డుల పరిధిలోని సచివాలయాల పరిధిలో "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు.ఆయా సచివాలయాల పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమం.. చేసిన అభివృద్ధి వివరాల డిస్ ప్లే బోర్డులను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా రాష్ట్రాన్ని సీఎం జగన్ ప్రగతి పథంలో నిలిపారు.. ప్రజలు ఎక్కడ నిలదీస్తారోనన్న భయంతో నాడు అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే చంద్రబాబు మేనిఫెస్టోను మాయం చేశారు. మంచి చేసిన జగన్ వెంటే తాము నడుస్తామని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. జగనన్న విప్లవాత్మక పరిపాలనను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్న దుష్టశక్తుల ఆట కట్టించాలి. 2014 లో చంద్రబాబు వ్యవసాయ, డ్వాక్రాలను మాఫీ చేయకుండా నిలువునా మోసగించిన తీరును ప్రజలు గమనిస్తున్నరు అన్నారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్ జయరాం, యార్డ్ చైర్మన్ మస్తాన్, ఆరో వాటి కౌన్సిలర్ షేక్ యాకూబ్ అలీ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రాబోయేది జగనన్న ప్రభుత్వమే



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 2024 లో జరగనున్న సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు రెండవ సారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టనున్నారని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సింహాద్రి విలేకరులతో బుధవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ అరాచక శక్తికి అధికారం తోడైతే, వైసిపి మూఖల దాడులు అంటూ పత్రికల్లో రాసిన కథనానికి స్పందించి మాట్లాడారు. గత నెల 20 వ తేదిన అవనిగడ్డలో 144 వ సెక్షన్ అమలులో ఉన్నప్పటికి జనసేన, టిడిపి నేతలు తన కార్యాలయం ముందు నిరసన తెలియచేసి సిఎం డౌన్ డౌన్, ఎం.ఎల్.ఎ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తున్న వారిని నివారించేందుకు మా డ్రైవరు కార్యకర్తలు వెలుతున్న సమయంలో వారిని శాంతింపచేయడానికి ఆ ప్రాంతంలోనికి నేను వెళ్ళే, కర్రలతో దాడులు చేసినట్లుగా ప్రచార మాధ్యమాల్లో వార్తలు షికార్లు చేశాయని,144వ సెక్షన్ అమలులో ఉండి పోలీసులు బందోబస్తులో ఉన్నప్పటికి మహిళా పోలీసులు అని కూడా చూడకుండా జనసేన, టిడిపి నేతలు తన కార్యాలయం దగ్గరకు వచ్చి నిరసన చేయడం ఎంత వరకు సబబు అని ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏ ఎం.ఎల్.ఎ కార్యాలయాన్ని ముట్టడించిన సంఘటనలు లేవన్నారు. గత సంత్సరం అక్టోబర్ 20 న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులను 22 ఎ భూముల నుండి విముక్తి చేసేందుకు నిర్వహించి బహిరంగ సభలో పాల్గొని హామీలు ఇవ్వడం జరిగిందని, హామీలను ఒకొక్కటి అమలు చేస్తూ వస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో మండలి బుద్ధప్రసాద్ సౌమ్యుడిగా ఉంటూ నియోజకవర్గంలో అరాచక శక్తిగా తయారై అరాచకాలు సృష్టిస్తున్నారని గత వారం రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని పులిగడ్డ పాత కోటలో నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించగా, ఆ రాత్రి కి రాత్రే వైసిపి జెండాను తగులబెట్టి, చిలకలపూడి పాపారావుతో కూడిన జనసేన జెండాను కట్టారని, మంగళవారం రాత్రి లంకమ్మ మాన్యంలో వైసిపి జెండా దిమ్మ నిర్మించగా, రాత్రి సమయంలో దిమ్మను కూడా తొలగించే కార్యక్రమానికి పూనుకున్నారన్నారు. వైసిపి నాయకులపై టిడిపి, జనసేన లు దాడులు చేస్తున్నారని, 144 వ సెక్షన్ అమలులో ఉండగా విరోచితంగా పోరాడారని, ఆ వ్యక్తికి శ్రీకాకుళంలో సాలువాలతో సన్మానం చేయడం నిజం కాదా, అరాచకాలు సృష్టించేది ఎవరో నియోజకవర్గ ప్రజలకు అర్థం అవుతుందన్నారు. మండలి వెంకట కృష్ణారావు హయాంలో ఏదో కొంత అభివృద్ధి జరిగిందని, ఆ అభివృద్ధిలో భాగంగానే ఆక్విడేట్ వద్ద తొట్టిని ఏర్పాటు చేసిన విషయాన్ని సింహాద్రి గుర్తు చేశారు. డెల్టా ఆధునీకరణ పనులకు 165 కోట్ల రూపాయలతో అవుట్‌ఫాల్‌సూయిస్ లు నిర్మాణం చేయాల్సి ఉండగా అవసరం లేని ప్రాంతాల్లో వంతెన నిర్మాణం చేపట్టారని అభివృద్ధిపై బుద్ధప్రసాద్‌కు అవగాహన లేదని సింహాద్రి అన్నారు. ప్రజలు ముందు ముందు వైయస్ఆర్ పార్టీకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 4 సంవత్సరాల పాటు ఎక్కడ ఉన్నాడో తెలియని బుద్ధప్రసాద్ ఎన్నికలు సమీపిస్తుండగా టిక్కెట్ రాదేమోనన్న భయంతో నేడు ప్రజల ముందుకు వచ్చి అరాచకాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఎం.పి.పి తుంగల సుమతీ, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, పులిగడ్డ ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పెదప్రోలు పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు ఆదిరాంబాబు, మాజీ ఉపసర్పంచ్ గాజుల జయగోపాల్, లంకమ్మ అమ్మవారి దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ అన్నపరెడ్డి రామదాసు, మండల యూత్ కన్వీనర్, చింతలపూడి బాలభాస్కర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# 19న తీర ప్రాంత సమస్యలపై ఆందోళన




అవనిగడ్డ మేజర్ న్యూస్ : ఈ నెల 19 ఆదివారం టిడిపి, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో తీర గ్రామాల సమస్యలపై ఆందోళన చేపట్టనున్నామని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. జనసేన తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం బుధవారం ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు న్యాయకత్వంలో పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి సాధించాలని, రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాజధాని లేక 4 1/2 సంవత్సరాలుగా రాష్ట్రం నవ్వులపాలు అయ్యిందని అభివృద్ధి కుంటుపడి నిరుద్యోగం, నిత్యవసరం సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. రహదారులు అన్నీ అధ్వానంగా మారటంతో పాటు భారీ ఇసుక, బుసుక మట్టి అక్రమ తరలింపులతో రోడ్లు అన్నీ ధ్వంసం అయ్యాయన్నారు. ఈ ప్రభుత్వం తీర గ్రామాల్లో ఒక్క బస్సు షెల్టర్ కూడా నిర్మాణం చేపట్టలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత సంవత్సరం అవనిగడ్డ లో జరిగిన సభలో ఇచ్చిన 95 కోట్ల హామీలు అమలుకాలేదని, గుర్తుచేస్తూ నిరసన చేపడితే జనసైనికులు, వీర మహిళలపై ఎం.ఎల్.ఎ సింహాద్రి దాడిచేశారన్నారు. దివిసీమ ఉప్పెన రోజు అయిన నవంబర్ 19న టిడిపి, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో తీరగ్రామాల సమస్యలపై ఆందోళన చేస్తామన్నారు. అస్తవ్యస్థంగా మారిన అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధి తీర గ్రామాల పరిరక్షణకు రెండు పార్టీలు కలిసి ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ (రాజా), మోపిదేవి మండల జడ్.పి.టి.సి మెడబలిపి మల్లిఖార్జునరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, మండల తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, గుడివాక శేషుబాబు, దివి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మండవ బాల వర్ధన్ రావు, జనసేన జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ బాసు నాంచారయ్య నాయుడు, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత,బచ్చు వెంకట నాథ్, చెన్న సత్యనారాయణ, పర్చూరి సుభాష్ చంద్రబోస్, ఇరు పార్టీల మండలాల అధ్యక్షులు, జిల్లా నేతలు, ఎం.పి.టి.సిలు, సర్పంచ్‌లు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాణానికి సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

చేసామో, ఏం అక్రమాలు చేసామో నిరూపించగలరా అని ప్రశ్నించారు. గతంలో మా సోదరుడు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ గాంధీ సెంటర్లో ప్రమాణం చేద్దామంటే మీరు చదువుకుంది ఇదేనా.. చేతబడులు, ప్రమాణాలేనా అని మాట్లాడింది మీరే ఇప్పుడు ప్రమాణానికి రమ్మంటుంది మీరే మేము దేనికైనా సిద్ధం అన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇబ్రహీంపట్నం ఫెర్రీ లో బోటు తిరగబడి ఎంతో మంది చనిపోతే.. ఆరోజు నీటి ప్రవాహానికి ఇసుక కొట్టుకుపోయి లోతు అర్థం కాక.. రక్షణ చర్యలు లేక.. వారు చనిపోయారు.. కీసరలో కూడా అదే విధంగా నీటి ప్రవాహానికి ఇసుక కొట్టుకుపోయి ఎత్తు పల్లాల కారణంగా గుంట ఏర్పడి మునిగి చనిపోయారు.నందిగామలో గ్రావెల్ అక్రమ త్రవ్వకాలు, ఇసుక అక్రమ తవ్వకాలు ప్రారంభించింది ఎవరో ప్రజలందరికీ తెలుసు.. నందిగామలో డివిఆర్ కాలనీలో, శివాలయం భూముల్లో మీరు అక్రమంగా త్రవ్విన త్రవ్వకాలు నేటికీ సజీవ సాక్ష్యం గానే ఉన్నాయి.కీసర మున్నేరులో నిన్న ముగ్గురు యువకులు దురదృష్టవశాత్తు చనిపోతే.. మా మీద నిందలు వేయటం.. అక్రమ త్రవ్వకాలు త్రవ్వారని చెప్పటం పూర్తిగా అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు.. కీసర మున్నేరు అత్యంత ప్రమాదకరంగా ఉందని.. అక్కడ ఎంతోమంది చనిపోతున్నారని చెప్పినా.. రక్షణ చర్యలు చేపట్టిన.. అక్కడికి ఈతకు వెళ్తున్నారు.రాఘవాపురం గట్టులో అక్రమ మైనింగ్ చేస్తున్నారని వెళ్ళి రాత్రిపూట గట్టులో నిద్రపోయే తెలుగుదేశం నేతలు ఇసుక అక్రమంగా తవ్వుతున్నారని ఇసుక ర్యాంపుల్లో ఎందుకు నిద్రపోవడం లేదు.రౌడీ బ్రదర్స్ అని మా మీద ముద్రవేశారు.మేము ఎవరి మీద రౌడీయిజం చేసామో, ఎవరిని బెదిరించామో నిరూపించగలరా అని ప్రశ్నించారు.మీరు నిరూపించలేక పోతే మీరేం చేస్తారో చెప్పాలి.. మీరు నిరూపిస్తే మీరు ఏది చెబితే చేయడానికి మేము సిద్ధం మీడియా సాక్షిగా రండి.. మీరు ఎక్కడంటే, అక్కడ ప్రమాణాలకు నిరూపణలకు సిద్ధం అన్నారు.



మాజీ మంత్రి దేవినేని ఉమా మా మీద శాపనార్థాలు పెడుతున్నారు మీరు నాశనం అయిపోవాలి అని మా మీద పథకం ప్రకారం అనేక నిందలు వేస్తున్నారు. వ్యక్తిత్వ హేళన చేస్తున్నారు. మీరు ఇప్పటిదాకా ఆడపిల్లని చూస్తూ ఊరుకున్నాం. ఇకనుంచి మీరు వ్యక్తిగత దూషణలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదు.. మీ జాతకమంతా విప్పి రోడ్డు మీద పెడతాం అన్నారు. రాఘవపురం గట్టులో తెలుగుదేశం పార్టీ వారే అక్రమంగా గ్రావెల్ తవ్వకుంటుంటే తెలుగుదేశం పార్టీ వారే వెళ్లి నిద్రలు చేయడం హాస్యాస్పదంగా ఉంది.గత ప్రభుత్వంలో మీరు చేసిన పాలన ఏంటో ప్రజలంతా చూశారు. సోమవారం ఆసుపత్రిలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఒక డాక్టర్ గా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి సిపిఆర్ చేస్తున్నా దానిని కూడా విమర్శించారంటే మీ నీచ బుద్ధి ఏంటో మీ నీచ స్థాయి ఏంటో మీరంతా ఘోరంగా మాట్లాడుతున్నారో అందరూ చూస్తున్నారు అని అన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు మహమ్మద్ మస్తాన్, దేవేందర్ రెడ్డి, నెలకొదిటి శివ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సాగు.. ఆరోగ్యానికి సోపానం

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 15, మేజర్ న్యూస్ : ఆరోగ్యానికి సోపానమైన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముందని జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో ఈ సాగు విధానాన్ని చేపట్టి.. పోషకవిలువలతో కూడిన ఆకుకూరలు, కూరగాయలు పండించి, ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సూచించారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏటీఎం పద్ధతిన చేపట్టిన ప్రకృతి సాగును బుధవారం కలెక్టర్ ఢిల్లీరావు పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న కలెక్టరేట్ ఆవరణ ఖాళీస్థలాన్ని ప్రకృతి సాగుకు ఉపయోగించి పోషక విలువలతో కూడిన ఆకుకూరలు, కూరగాయలను పండించి ఉపయోగంలోనికి తీసుకురావడానికి కృషిచేసిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇదే విధానాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అమలుచేసేలా అధికారులు సిబ్బందిని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రసాయన ఎరువులు కాకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని.. రైతులు కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించేలా ప్రోత్సహించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కూరగాయలు, ఆకుకూరలు వంటి వాటిని ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించి.. ఎప్పటికప్పుడు ఆదాయం పొందవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కూడా కొని, వాటిని పండిస్తున్న రైతులను ప్రోత్సహించాలని సూచించారు.



విజయవంతంగా ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరిస్తూ సాగును లాభసాటిగా మార్చుకున్న రైతుల విజయగాథలను మిగిలిన వారికి తెలిసేలా అలాంటి రైతులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇందులో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో ఇంతియాజ్ పాషా, ఆఫీస్ సబార్డినేట్ స్వామి, కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.



### పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందుతుంది

అవనిగడ్డ మేజర్ న్యూస్ : 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా 2 వ రోజు అయిన బుధవారం పుస్తక ప్రదర్శన గ్రేడ్ 1 గ్రంధాలయంలో నిర్వహించారు. మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ ప్రధాన రహదారిలో నిర్వహించి పుస్తక పఠనంపై అభిప్రాయాలను తెలియచేశారు. ముందుగా గ్రంధాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, కథలు చదవడం, చెప్పడం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు ఎ వీరకుమారి, ఎక్సైజ్ సిఐ ఎన్‌ఫోర్స్‌మెంట్ జి నూకరాజు, రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి రాజులపాటి ప్రసాద్, సచివాలయ కార్యదర్శి కె నవీన్‌లు గ్రంధాలయ అధికారి జి ప్రభుదాసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనగా గ్రంధాలయ సిబ్బంది, పాఠకులు, పలు పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పుణ్యక్షేత్రాలను ప్రత్యేక బస్సులు

అవనిగడ్డ మేజర్ న్యూస్ : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఎ.పి.ఎస్. ఆర్.టి.సి డిపో నుండి పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక స్పెషల్ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతురావు బుధవారం విలేకరులకు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి శని, ఆదివారాలు పంచారామాలకు ఒకే రోజున దర్శించుకునే విధంగా ఈ నెల 18 వ తేదీ శనివారం రాత్రి 12 గంటలకు అల్ట్రా డీలక్స్ బస్సు సర్వీసును ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి శనివారం ప్రసిద్ధ శైవ క్షేత్రాలైన అహోబిలం, మహానంది, బ్రహ్మం మఠం, యాగంటి, మంత్రాలయం, అలంపూర్, శ్రీశైలం, త్రిపురాంతకం కలుపుకుని స్పెషల్ సూపర్ లగ్జరీ బస్సులు నడపనున్నట్లు చెప్పారు. కార్తీక మాసంలో పౌర్ణమికి యాదావిధిగా అవనిగడ్డ నుండి ఈ నెల 25 వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు అరుణాచలంకు కాణిపాకం, సిరిపురం, అర్ధవీడు, కంచి, తిరుతుని, శ్రీకాళహస్తి, పుణ్యక్షేత్రాలను కలుపుకుని ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు ఈ ప్రాంత భక్తులు, ప్రజలు ఈ సర్వీసులను వినియోగించుకుని కార్తీకమాసంలో దేవాలయాలను దర్శించుకోవాలని హనుమంతురావు కోరారు.

## రాయపూడిని పరామర్శించిన జనసేన, టీడీపీ నేతలు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్‌రావును జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌లు బుధవారం రాయపూడి గృహానికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గత కొంత కాలంగా ఆరోగ్య పరిస్థితులు సక్రమంగా లేకపోవడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాయపూడి వేణుగోపాలరావు ఇంటికి రావడంతో విషయం తెలుసుకున్న బండ్రెడ్డి రామకృష్ణ, మండలి బుద్ధప్రసాద్‌లు రాయపూడిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి బాసు నాంచారయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి రాజా, జనసేన పార్టీ నాయకులు చెన్నగిరి సత్యనారాయణ, నూకల లక్ష్మయ్య, నెరుసు కృష్ణాంజనేయులు, కోట రాంబాబు, బాదర్ల లోలాక్షనాయుడు, నందగోపాల్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్యలతో పాటు పలువులు ఆ పార్టీ అభిమానులు పరామర్శించిన వారిలో ఉన్నారు. వీరు అంతా రాయపూడి ఇంటికి వెళ్ళి పరామర్శించడంతో అందరికి పేరు పేరునా రాయపూడి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల్లో విజ్ఞానాన్ని వెలికి తీయడమే ప్రధాన ఉద్దేశం





**విజయవాడ మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో నేషనల్ ఏరోనాటిక్స్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ వారు నిర్వహించే నాసా ప్రాజెక్ట్ కిట్స్ బహుమతి ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె మహాలక్ష్మి మాట్లాడుతూ యునైటెడ్ స్టేట్స్ పెడరల్ ప్రభుత్వం వారు నిర్వహించే ఏరోనాటిక్స్ పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పరిశోధనాలలో విద్యార్థులకు మంచి అవకాశాన్ని కల్పిస్తూ వారిలోని శాస్త్ర జ్ఞానాన్ని వెలికి తీయడం కోసం విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రాజెక్ట్ ను ఎంపిక చేసి, కిట్స్ బహుకరించి విజ్ఞానాన్ని వెలికి తీస్తున్నారు. ప్రతి



విద్యార్థిలో ఒక శాస్త్రవేత్త దాగి ఉన్నాడని, వారిని వెలికి తీయడమే ప్రధాన ఉద్దేశం అని వివరించారు. ముఖ్య అతిదిగా విచ్చేసిన దిశా సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. వాసవి మాట్లాడుతూ దిశా యాప్ గురించి అవగాహన కలిగించి ప్రతి ఒకరు ఉపయోగించాలని, ఫోన్ ద్వారా అనవసరమైన పిక్చర్స్, మెసెజన్ లేదా 100 లేదా 112. 1098 లేదా ఎవరికి పంపించ వద్దని, అవసరమైతే చేయవచ్చని సూచించి నాసాలో పాల్గొనే 19 మంది విద్యార్థులకు నాసాకిట్స్ బహుకరించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.యమ్. యమ్. మురళి కృష్ణ, ఆర. ఐ.జె రాజేష్ బాబు, అకడమిక్ డీన్ ఆర్.రవి పాల్గొన్నారు.

# పుస్తకాలు గొప్ప స్నేహితులు

**విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** పుస్తకాలు గొప్ప స్నేహితులు వంటివని.. పుస్తక పఠనం ద్వారా సంపాదించిన జ్ఞానాన్ని ఎప్పటికీ మర్చిపోలేమని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల (నవంబర్ 14-20) సందర్భంగా స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో బుధవారం జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్.. ముఖ్య అతిథులు, అధికారులతో కలిసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా కూడా పుస్తకానికి ఉన్న ఆదరణ తగ్గలేదని, పుస్తక పఠనం ద్వారా తెలుసుకొన్న జ్ఞానం జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థి దశలో అకడమిక్ పుస్తకాలతో పాటు గొప్పవారి జీవిత చరిత్రలు, చారిత్రక ఔన్నత్యం కలిగిన ఘటనల పుస్తకాలు, శాస్త్రీయ దృక్పథాన్ని అలవరిచే పుస్తకాలు వంటివాటిని కూడా చదవాలని సూచించారు. గ్రంథాలయాలను సందర్శించి పుస్తకాలు చదవడాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. జి ల్లా గ్రంథాలయ సంస్థ జిల్లాలోని గ్రంథా లయాల అభివృద్ధికి ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల విద్యార్థుల్లో పుస్తక పఠన ఆసక్తిని పెంపొందిం చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతు న్నట్లు తెలిపారు. పాఠశాలల గ్రంథా లయాలకు అవసరమైన పుస్తకాలు అందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ తిప్ ర మల్లి జమల పూర్ణమ్మ, గ్రంథాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విజేతలుగా నిలిచిన కాకతీయ- అపోలో విద్యార్థులు



**నందిగామ, నవంబర్ 15, మేజర్ న్యూస్:**"ప్రపంచ మధుమేహ దినోత్సవం" సందర్భంగా వి జే ఆర్ డయాబెటిస్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిఆధ్వర్యంలో " మధుమేహ వ్యాధి లక్షణాలు -నియంత్రణ "అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో స్థానిక నందిగామకాకతీయ -అపోలో విద్యాసంస్థలకు చెందిన 14 మంది విద్యార్థులు వివిధ కేటగిరిలలో బహుమతులు సాధించారు. మంగళవారం విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో బహుమతుల ప్ర ధానోత్సవం నిర్వహించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జయ సూర్య, సినీ హాస్యనటుడు కే బ్రహ్మానందం, మాజీ పార్లమెంటు సభ్యులు యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, విజిఆర్ హాస్పిటల్ డాక్టర్ కే వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి పాల్గొని విద్యార్థులకు అనేక రకాల సూచనలు, సలహాలు హాస్య, చలోక్తులతో సభా కార్య క్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లాలోని పలు విద్యాసం స్థల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేసినారు. ఇందులో కాకతీయ అపోలో విద్యాసంస్థల నుండి బహుమతులు సాధించిన విద్యార్థులు పదో తరగతి నుండి వై హరిత, కే స్వప్నిక, ఎస్ శరణ్యలక్ష్మి, షేక్ నమ్మతే ఉజుమా తొమ్మిదవ తరగతి నుండి ఆర్. నిఖిల్, ఏ అక్షయ,ఫి.లాస్య శ్రీ, ఎనిమిదవ తరగతి నుండి చరణ్, ఈ దాత్రిక, ఢీ.తనుశ్రీ,సిహెచ్.మాధురి, ఏడవ తరగతి నుండి వి.అమృత, షేక్ పాజియా, ఎ. శ్వేత ప్రియ దర్శిని, బహుమతులు సాధించారు. వీరిని కాకతీయ అపోలో విద్యాసంస్థల చైర్మన్ కాపారవీంద్రనాథ్, హెడ్మాస్టర్ భారతి, ప్రిన్సిపల్ ఎం కవిత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.



## పేదల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

**పెడన మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా**

**పెడన,మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంచి పాలన అందిస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా పేర్కొన్నారు. మేరకు పట్టణ పరిధిలోని 6వ వార్డులో ఎందుకు ఆంధ్రకి జగనే కావాలి అనే కార్యక్రమం వార్డ్ కౌన్సిలర్ అబ్దుల్ ఖయ్యూం(బాబులాల్) ఆధ్వర్యంలో గడప గడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కాజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన ప్రతి ఇంటికి వెళ్లి మరల తమ ప్రభుత్వాన్ని అధికారం తీసుకురావాలని కోరారు. అంతేగాక ఇన్ని సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి మరల కావాలి అని ప్రజలు కోరుతున్నారన్నా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, వైసీపీ పట్టణ అధ్యక్షులు బండారు మల్లికార్జునరావు, మతిన్ ఖాన్, వైసిపి టౌన్ యూత్ అధ్యక్షులు అరాఫతుల్లా ఖాన్, కోడూరు శీను, వాలంటీర్లు, గృహసారథులు ఉన్నారు.

## ఎమ్మెల్యే వసంత సహకారంతో గ్రామ అభివృద్ధి పనులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పొందుగల గ్రామంలోని బైపాస్‌లో వంతెన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సహకారంతో డి ఎమ్ ఎఫ్ ఎస్ ద్వారా 20 లక్షల రూపాయ నిధులు మంజూరు కాగా పనులను నేడు మైలవరం ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి, పొందుగల గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంద రామారావు, గ్రామ మాజీ సర్పంచులు బొడ్డపాటి రాజ, డొంకెన చలపతి, వైఎస్ఆర్సిపి నాయకులు ఇస్లావతు స్వామి, గుగులోతు రాంబాబు, కృష్ణ, మూడు రమేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం



**నందివాడ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అని కార్యక్రమాన్ని కుదరవల్లి గ్రామం లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడివాడ వైసీపీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్,యంపిపీ ఆదాం ఎంపీటీసీ గుజ్జుల చైతన్య జ్యోతి,సర్పంచ్ వసంతల సత్యవతి, మండల వైసిపి నాయకులు కందుల నాగరాజు, వసంతల కృష్ణ, మండలంలో వివిధ ప్రజాప్రతినిధులు,మండల అధికారులు,సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్స్,గృహ సారథులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుక్కుపాటి శశిభూషణ్ మాట్లాడుతూ ప్రత్యక్షంగాని,పరోక్షంగాని నగదు బదిలీ ద్వారా 5168 లబ్ధిదారులకు 13 కోట్లు ప్రయోజనం చేకూరింది అని, అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా మరొక 3 కోట్లు మొత్తం కలిపి సుమారు 16 కోట్లు లబ్ధి చేకూరిందని ఆయన తెలియజేశారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు

ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999